నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ జి.గోపి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్, శిల్పారామం, ఎన్ఏసీ గ్రౌండ్స్ ఫీడర్ల పరిధిలోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 13, 14, 15, 16, 19, చెక్‌పోస్ట్ లైన్, ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇల్లు, శిల్పారామం, తాండ్ల బిల్డింగ్, జూబ్లీహిల్స్ కమాన్, మాతృశ్రీ హోటల్, ఐ ప్లస్ హోటల్, మెడికవర్ ఆస్పత్రి, పత్రికానగర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఆరోగ్యశ్రీ, వాల్యూ ల్యాబ్స్ ఫీడర్ల పరిధిలోని ఆరోగ్యశ్రీ, జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 46, 47, 48, 49, 50, వాల్యూ ల్యాబ్స్, ఎం హోటల్ లైన్, గౌతమ్ మోడల్ స్కూల్, పవర్ టెక్ బిల్డింగ్ ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలో..

మరమ్మతుల కారణంగా గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్‌సింగ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మెథడిస్ట్ కాలనీ, బీఎస్ పురి కాలనీ ఫీడర్ల పరిధిలోని మెథడిస్ట్ కాలనీ, రైల్వే ట్రాక్ రోడ్, సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్, రాక్ గార్డెన్ పార్క్, గౌతమ్‌పురి కాలనీ, మిడ్ ల్యాండ్ బేకరి, బీఎస్‌పురి కాలనీ, నటరాజ్‌నగర్, రాజీవ్‌నగర్ ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు గ్రీన్ పార్క్ హోటల్, రాజీవ్‌నగర్ కాలనీ ఫీడర్ల పరిధిలోని గ్రీన్‌పార్క్ హోటల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, కల్యాణ్ నగర్, రాజీవ్‌నగర్, సివిల్ కోఆపరేటివ్ సొసైటీ ప్రాంతం, జయంతి నగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.



దుప్పట్లను పంపిణీ చేస్తున్న మురళీకృష్ణ, ఆయన కుమార్తె ఆర్విశ్రీ

దుప్పట్ల పంపిణీ

ఎర్రగడ్డ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మనకున్న దాంట్లో ఎంతో కొంత దానం చేయడం మహాపుణ్యం అని ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రి ఉద్యోగి బతిక మురళీకృష్ణ అన్నారు. తన కుమార్తె బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఆదివారం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి వద్ద పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన కుమార్తెకు ఇండిగోలో ఎయిర్ హోస్టెస్‌గా ఉద్యోగం లభించిందని, ఆమె మొదటి జీతంతో దుప్పట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తన మొదటి జీతంతో పేదలకు సాయం చేయడం సంతోషాన్నిచ్చిందని ఆయన కుమార్తె ఆర్విశ్రీ బతిక పేర్కొన్నారు.

సెలూన్‌లో యువకుడి ఆత్మహత్య

బంజారాహిల్స్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సెలూన్‌లో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఏపీలోని కర్నూల్‌కు చెందిన సురేష్ కృష్ణానగర్‌లోని ఓ హెయిర్ కటింగ్ షాపులో ఏడాది పాటు పనిచేసి మానేశాడు. ఈ నెల 16న మరోసారి సెలూన్‌కు వచ్చి యజమానిని కలిసి పనిచేస్తానని అడగడంతో ఒప్పుకున్నాడు. ఆ రాత్రి సురేష్ షాపులోనే పడుకున్నాడు. ఆదివారం ఉదయం యజమాని వచ్చి షట్టర్ కొట్టగా స్పందించలేదు. దీంతో షట్టర్ లేపి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకొని కనిపించాడు. యజమాని ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాద స్థలంలో పడి ఉన్న గుర్తు తెలియని మహిళ మృతదేహం

కారు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి

తిరుమలగిరి నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఈ దుర్ఘటన జరిగింది. ఎస్సై ఆంథోని అమ్మ తెలిపిన వివరాల ప్రకారం... రసూల్‌పురాకు చెందిన డ్రైవర్ మారుతి తన కారులో రసూల్‌పురా నుంచి బొల్లారం వైపు వెళ్తూ లోతుకుంట వద్ద రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని మహిళను ఢీకొట్టాడు. మహిళలకు తీవ్రగాయాలు కావడంతో పోలీసులు 108లో గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మరోవైపు మహిళను ఢీకొట్టడంతో అదుపుతప్పిన కారు ముందుకు దూసుకెళ్లి ఇద్దరు వాహనదారులను ఢీకొట్టడంతో వారు కింద పడిపోయారు. ఇద్దరికీ పోలీసులు ప్రథమ చికిత్స చేయించి పంపించారు. ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు సీజ్ చేసి డ్రైవర్‌ను అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

పబ్బుల్లో వలపు వల

- యువకులకు అందమైన యువతులను ఎరగా వేస్తున్న నిర్వాహకులు
- అమ్మాయిల మైకంలో మద్యం ఎక్కువ తాగించడమే లక్ష్యం
- భారీగా బిల్లులు వసూలు చేస్తున్న వైనం
- దందాకు చెక్ పెట్టేందుకు సిద్ధమవుతున్న పోలీసులు



హైదరాబాద్ సిటీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల బంజారాహిల్స్‌లోని ఓ పబ్ నిర్వాహకులు డబ్బుకోసం అడ్డదారి తొక్కారు. కస్టమర్స్‌ను ఆకర్షించడానికి వివిధ నగరాల నుంచి అందమైన యువతులను రప్పించి కస్టమర్లకు ఎరగా వేశారు. అశ్లీల నృత్యాలతో వలపువల విసిరారు. వారి మైకంలో పడిన కస్టమర్స్ ద్వారా వివిధ రకాల మద్యాన్ని కొనుగోలు చేయించి రూ.వేలల్లో బిల్లులు వసూల్ చేశారు. ఈ సరికొత్త దందా గురించి తెలుసుకున్న పోలీసులు టాస్క్‌ఫోర్స్ టీమ్స్‌తో కలిసి అర్ధరాత్రి పబ్‌పై దాడిచేశారు. మొత్తం 100 మంది యువకులను, 40 యువతులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల విచారణలో గలీజు దందా నిజమేనని తేలడంతో నిర్వాహకులను అరెస్టు చేసి చేశారు. హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్స్ పరిధిలోని చాలా పబ్‌లలో ఇదే దందా కొనసాగుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

మరోవైపు డ్రగ్స్ దందా..

పబ్స్‌లో మాదకద్రవ్యాలను వినియోగిస్తున్నట్లు అనుమానించిన తెలంగాణ నార్కోటిక్ బ్యూరో (టీజీ న్యాబ్), ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా పలు పబ్స్, క్లబ్స్, బార్ అండ్ రెస్టారెంట్లపై ఇటీవల దాడులు నిర్వహించారు. సైబరాబాద్, హైదరాబాద్ కమిషనరేట్ల పరిధిలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి తదితర ప్రాంతాలలో ఉన్న ప్రముఖ పబ్బులపై ఏకకాలంలో 25 ప్రత్యేక బృందాలతో దాడులు చేశారు. ఈ దాడుల్లో 130 మంది అనుమానితులకు డ్రగ్స్ డిటెక్టివ్ పరీక్షలు నిర్వహించగా.. వారిలో ఆరుగురు వ్యక్తులు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. దాంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఓ మహిళ సైతం ఉంది. వారికి డ్రగ్స్ ఎవరు సరఫరా చేస్తున్నారనే కోణంలో డ్రగ్స్ లింకులపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

పోలీసుల స్పెషల్ ఫోకస్..

పబ్‌లు, క్లబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లపై సిటీ పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. కొంత మంది నిర్వాహకులు అడ్డదారిలో డబ్బు సంపాదించడానికి వివిధ ప్రాంతాల నుంచి అందమైన యువతులను తీసుకొచ్చి కస్టమర్స్‌కు వలపు వల విసురుతున్నారు. అమ్మాయిల మత్తులో పడుతున్న కొంతమంది అక్కడ వినియోగించే సంగీతం హోరును తట్టుకోవడానికి గంజాయి, డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులు స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేసి పబ్‌లపై వరుస దాడులకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా వారంతాల్లో టీన్యాబ్, టాస్క్‌ఫోర్స్, హెచ్ న్యూ, ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక టీమ్‌లుగా ఏర్పడి ఆకస్మిక దాడులు చేయడానికి సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది. డబ్బు కోసం అడ్డదారులు తొక్కుతున్న వారిని ఉపేక్షించేదిలేదని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. హైదరాబాద్ మహానగరాన్ని డ్రగ్స్ ఫ్రీ నగరంగా మార్చడమే లక్ష్యంగా.. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి యువతను కాపడటమే ధ్యేయంగా వివిధ శాఖల అధికారులు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఇకపై వారాంతాల్లో పబ్‌లు, క్లబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లపై పోలీసులు దాడులు నిర్వహించనున్నట్లు సమాచారం.



నిరసన వ్యక్తం చేస్తున్న ఆటో డ్రైవర్లు

ఓలా, ఉబర్, ర్యాపిడోతో ఉపాధిని కోల్పోతున్నాం

- ఆటో డ్రైవర్ల ఆవేదన

బంజారాహిల్స్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఓలా, ఉబర్, ర్యాపిడో బైకుల వల్ల తాము ఉపాధి కోల్పోతున్నామని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి, కేటీఆర్ నివాసం రోడ్డులో నిరసన వ్యక్తం చేస్తూ భిక్షాటన చేశారు. బీపీటీఎంఎం సంఘ్ కార్యదర్శి ఈశం శంకర్ మాట్లాడుతూ.. యాప్ ఆధారంగా అక్రమంగా నడిచే బైకులు తమ ఉపాధిని దెబ్బ తీయడానికి కేటీఆర్ కారణమని ఆరోపించారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టి మరోసారి తమ ఉపాధిని దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు వెయ్యి రూపాయల వరకు సంపాదించే తామకు ఇప్పుడు రూ.200 కూడా సంపాదించలేని పరిస్థితి నెలకొందన్నారు. భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా ఆటో డ్రైవర్ల సమస్యలపై స్పందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలకు పిలవడం సంతోషమే కానీ రాజకీయ కోణంలో ఆటో డ్రైవర్లను బలిచేయడం సరికాదన్నారు. భిక్షాటనలో ఆటో యూనియన్ నాయకులు ఎండీ హబీబ్, రవి, మహేష్, జానీ, జహంగీర్, మహేష్, కుమార్, బాలాజీ హరిగోపి తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న వ్యాపారవేత్త దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, వెంగళరావునగర్ కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

పంజాగుట్ట, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ బి-బ్లాక్‌లోని నాగదేవత ఆలయం వద్ద అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన అయ్యప్ప మాలధారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డి.ధనుంజయరెడ్డి, నాగమణి దంపతులు, సత్యనారాయణరెడ్డి మాలధారులకు భిక్ష, ఫలహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, వెంగళరావునగర్ సంక్షేమ సమితి అధ్యక్షుడు చిలకల వెంకటేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు సతీష్ కుమార్ శర్మ, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హోంగార్డు ఓబులేష్‌ను సన్మానిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు

తప్పిపోయిన బాలుడు.. తల్లిదండ్రులకు అప్పగింత

హోంగార్డును అభినందించిన ఏసీపీ

హైదరాబాద్ సిటీ, నవం బరు 17 (ఆంధ్రజ్యోతి): మతి స్థిమితం సరిగా లేని బాలుడు తప్పిపోగా అతడిని ఓ హోం గార్డు చేరదీసి తల్లిదండ్రు లకు అప్పగించాడు. సికింద్రా బాద్ గోపాలపురం పరిధిలో ఈ ఘటన జరిగింది. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు హోంగార్డును అభి నందించారు. వివరాల్లోకి వెళ్తే.. ఆదివారం సాయంత్రం సుమారు 5:15 గంటల సమయంలో గోపాలపురం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ హోంగార్డు ఓబులేష్ ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తుండగా.. నాలుగేళ్ల బాబు తప్పిపోయి సరోజినీ దేవి రోడ్‌లోని ఆదర్శ్ కళాశాల వద్ద కనిపించాడు. ఇది గమనించిన కానిస్టేబుల్ ఓబులేష్ ఆ బాలుడిని చేరదీశాడు. బాబు పేరు మహమ్మద్ జునైద్ తండ్రి పేరు మహమ్మద్ ఆరిఫ్ అని, వెస్ట్ మారేడ్ పల్లిలో ఉంటున్నాడని తెలుసుకున్నాడు. బాలుడిని తీసుకెళ్లి వారి తల్లిదండ్రులకు అప్పగించాడు. మతిస్థిమితం సరిగా లేకపోవడం వల్ల తప్పిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

ధైర్యంగా పరీక్ష రాయండి: ఏసీపీ

అడ్డగుట్ట, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రూప్ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేశామని నార్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. ఆదివారం నార్త్‌జోన్ పరిధిలోని 15 గ్రూప్- 3 పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఇలా ఉండగా, పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ పోలీసులు పరీక్ష రాసేందుకు వచ్చిన అభ్యర్థులకు స్వాగతం పలుకుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఎలాంటి ఆందోళనకు గురికాకుండా పరీక్ష రాయాలని అభ్యర్థులకు ఏసీపీ సూచించడంతో పాటు ఆల్ ద బెస్ట్ తెలియజేశారు. సోమవారం కూడా ఇదే తరహాలో అభ్యర్థులకు స్వాగంతం పలుకుతామని ఏసీపీ తెలిపారు.



సర్టిఫికెట్ అందుకుంటున్న తన్మయి

జాతీయ స్కూల్ గేమ్స్‌కు తన్మయి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ స్కూల్ గేమ్స్ పోటీలకు హైదరాబాద్‌కు చెందిన 10 మంది చెస్ ప్లేయర్లు ఎంపికయ్యారు. నగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. బాలికల విభాగంలో తన్మయి, శ్లోక, రితిక, రవళిక, అస్మా, బాలుర కేటగిరీలో బాసిక్, సాయి, విరించి, అమర్‌నాథ్, మార్టిన్ జాతీయ పోటీల్లో పాల్గొననున్నారు.

ద్విచక్రవాహనం ఢీకొట్టిన ఘటనలో ఇద్దరి మృతి

మంగళ్‌హాట్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఓ యువకుడి నిర్లక్ష్యం అతడి ప్రాణంతో పాటు మరో వ్యక్తి ప్రాణాలను బలితీసుకుంది. ఈ సంఘటన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఎంజీబీఎస్ కాళీకబర్ ప్రాంతంలో నివాసం ఉండే రాందాస్ నైక్వాడే(32) ర్యాపిడోలో ద్విచక్రవాహనం నడుపుకుంటున్నాడు. ఈనెల 15వ తేదీ అర్ధరాత్రి తన ద్విచక్రవాహనం(ఏపీ 11ఏఎం 8139)పై రాత్రి 11.30 గంటల సమయంలో కాచిగూడ ఎక్స్ రోడ్ నుంచి కుద్బీగూడ రోడ్డు గుండా వచ్చి హెచ్‌పీ పెట్రోల్ పంప్ వద్ద తిరిగి కాచిగూడ వైపునకు యూటర్న్ తీసుకుంటుండగా అదే సమయంలో రాజన్న సిరిసిల్లా జిల్లాకు చెందిన చంద్రశేఖర్(20) తన ద్విచక్రవాహనంపై అతి వేగంగా కాచిగూడ రైల్వేస్టేషన్ రోడ్డు గుండా వచ్చి ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఇద్దరూ అపస్మారక స్థితిలో పడిపోవడంతో వెంటనే రాందాస్‌ను సీసీ ష్రాఫ్ ఆస్పత్రికి తరలించగా మార్గమధ్యలో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. చంద్రశేఖర్‌ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అతివేగం కారణంగా ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో ఇరు కుటుంబాల్లో విషాదఛాయలు అలముకున్నాయి.

ఓ కుటుంబంపై కత్తులతో దాడిచేసిన రౌడీషీటర్

చాంద్రాయణగుట్ట, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డుప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి ఆస్పత్రిలో చికిత్స విషయంలో తలెత్తిన వివాదంలో రౌడీషీటర్ ఓ కుటుంబంపై కత్తులతో దాడి చేశాడు. ఈ ఘటన ఫలక్‌నుమా పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సంజయ్‌గాంధీనగర్ నవాబ్‌సాబ్‌కుంటకు చెందిన వాహబ్ కామాటిపురా మీదుగా కారులో ప్రయాణిస్తుండగా యువకుడు ద్విచక్రవాహనంపై వచ్చి కారును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బాలుడికి గాయాలయ్యాయి. వాహబ్ తన బంధువైన గఫూర్‌ఖాన్‌కు ఫోన్‌చేసి బాలుడిని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయిస్తుండగా గఫూర్‌ఖాన్‌కు కామాటిపురా పోలీస్‌స్టేషన్ రౌడీషీటర్ అయిన అసద్ ఫోన్ చేసి దూషించడం మొదలుపెట్టాడు. అడ్రస్ చెప్పమంటే గఫూర్‌ఖాన్ అడ్రస్ చెప్పాడు. దీంతో శనివారం రాత్రి అసద్ మరో నలుగురితో కలిసి వచ్చి కత్తితో గాయపరిచాడు. అసద్‌ను ఆపడానికి ప్రయత్నించిన గఫూర్‌ఖాన్ సోదరుడి కుమారులు జుబైన్ ఖాన్, సొహైల్‌ఖాన్, సోదరి కుమారులు సొహైల్, రహీంఖాన్‌లపై కూడా కత్తితో దాడి చేశాడు. కేసు నమోదు చేసుకున్న ఫలక్‌నుమా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



టీపీసీసీ అధ్యక్షుడికి ఇందిరాగాంధీ ఎక్సలెన్సీ అవార్డు



మహేష్‌కుమార్‌గౌడ్

బర్కత్‌పుర, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను ఇందిరాగాంధీ ఎక్సలెన్సీ అవార్డు-2024కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు. జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఐక్యతకు, అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, కార్యకర్త స్థాయి నుంచి టీపీసీసీ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీగా ఎదగడం బీసీ వర్గానికి గర్వకారణం అని అన్నారు. జాతీయ సమైక్యత, మతసామరస్యం, శాంతిస్థాపనకు ప్రజల్లో ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టి అందర్నీ ఒకే తాటిపై నడిపిస్తూ ముందుకు సాగుతున్నందుకు ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ అవార్డును బహూకరిస్తున్నట్లు పేర్కొన్నారు. శాలువా, జ్ఞాపిక, పూలమాలతో సోమవారం నార్సింగిలోని తన నివాసంలో మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించి అవార్డును ప్రదానం చేస్తామని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



సమావేశంలో విశాఖ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ - 2024 విజేతలను ప్రకటించిన పులగం రాంచంద్రారెడ్డి, జాలాద్రి విజయ తదితరులు

విశాఖ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ విజేతల వెల్లడి

రాంనగర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న విశాఖ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ - 2024 లో భాగంగా పోటీలో పాల్గొన్న చిత్రాలకు ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విజేతలను ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి పులగం రాంచంద్రారెడ్డి, న్యాయనిర్ణేత జాలాద్రి విజయలు ప్రకటించారు. ఉత్తమ చిత్రం సహస్ర (దర్శకుడు సాయిసృజన్ పెళ్లారి), ఉత్తమ స్క్రీన్‌ప్లే తనికెళ్ల భరణి (చిత్రం డెడ్ ఎండ్), ఉత్తమ దర్శకుడు కె.శివతేజ (క్యూసెరాసెర), ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం పొట్టి శ్రీరాములు (నిర్మాత మద్దాళి రఘురామ్), ఉత్తమ నటుడు బీడీఎల్.సత్యనారాయణ (చిత్రం సాగరవాసి), ఉత్తమ సహాయ నటి విజయదుర్గ (కొత్త జీవితం)లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ఎస్‌వీకే కార్యదర్శి వినయ్‌కుమార్, బీడీఎల్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



'బుద్ధుడి నుంచి గద్దర్ వరకు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కాకి మాధవరావు తదితరులు

అభ్యుదయ శక్తులన్నీ

ఏకం కావాలి

మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు

రాంనగర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): అభ్యుదయ శక్తులన్నీ ఏకం కావాలని, అందుకు తాను వారధిగా పనిచేస్తానని మాజీ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కాకి మాధవరావు పేర్కొన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జీవీవీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకుడు బొజ్జ భిక్షమయ్య రచించిన బుద్ధుడి నుంచి గద్దర్ వరకు, ప్రముఖ రచయిత డాక్టర్ కాలువ మల్లయ్య రచించిన అస్పృశ్య యోధుడు పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులు, అంబేడ్కరిస్టుల మధ్య అంతరం ఏర్పడిందని, ఆ అంతరాలను పూడ్చడానికి తాను పదవీ విరమణ చేసిన నాటి నుంచి ఎంతో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ ప్రయత్నంలో భాగంగా బీఎల్ఎఫ్ ఏర్పడిందని, అయితే అనుకున్న ఫలితాలు రాలేదన్నారు. లాల్ నీల్ ఐక్యత కోసం 'నేను ఒక వారధి నిర్మించాలని భావిస్తున్నా. దానికి మొదటి ఇటుక నేనే వేస్తా' అని అన్నారు. బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీఎస్.రాములు మాట్లాడుతూ బుద్ధుడు నుంచి గద్దర్ వరకు మహనీయుల చరిత్రను తీసుకురావడం గొప్ప పరిణామం అన్నారు. ఇలాంటి పుస్తకం రాసిన భిక్షమయ్య ధన్యజీవుడు అని అన్నారు. ప్రజాకవి జయరాజ్ మాట్లాడుతూ మహనీయుల అంశాలతో కూడిన రచనలు వెలువరించడం అభినందనీయమన్నారు. రచయితలు మహనీయులతో కూడిన మరిన్ని రచనలు రావాల్సిన అవసరం ఉందన్నారు.



పోలీసుల అదుపులో ట్రాన్స్‌జెండర్లు

పోలీసుల అదుపులో ట్రాన్స్‌జెండర్లు

హైదరాబాద్ సిటీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): అశ్లీల నృత్యాలు, అసభ్య ప్రవర్తనతో న్యూసెన్స్ క్రియేట్ చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న 12 మంది ట్రాన్స్‌జెండర్స్‌ను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నా రు. వివరాల్లోకి వెళ్తే.. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడ పరిసరాల్లో ట్రాన్స్‌జెండర్స్ న్యూసెన్స్ ఎక్కువగా ఉందని సమాచా రం వచ్చింది. దాంతో సైబరాబాద్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన ఆదేశాలతో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఇన్‌స్పెక్టర్ జేమ్స్ తన బృందంతో రంగంలోకి దిగారు. అర్ధనగ్నంగా తమ శరీరాన్ని అసభ్యంగా బహిర్గతం చేస్తూ పాటలు పాడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న 12 మంది ట్రాన్స్‌జెండర్స్‌ను అదుపులోకి తీసుకొని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. ట్రాన్స్‌జెండర్స్ బహిరంగ ప్రదేశాల్లో ట్రాఫిక్ జంక్షన్‌లలో అసభ్యంగా ప్రవర్తించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు.

చర్చనీయాంశంగా రూ.303 కోట్ల నిధుల వ్యవహారం

● ఒకవైపు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకాలు ● మరోవైపు రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాల విమర్శలు ● బీఆర్ఎస్ హయాంలోనే కంటోన్మెంట్ అభివృద్ధి: టీఎన్



బొల్లారంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు వి.జైప్రకాష్ తదితరులు

సికింద్రాబాద్, మారేడుపల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు రూ.303 కోట్ల నిధుల మంజూరు ఘనత తమదంటే.. తమదంటూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ నేతలు ప్రకటించుకుంటూ పరస్పరం విమర్శలకు దిగడం చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా కంటోన్మెంట్ అభివృద్ధికి తాము రూ. 303 కోట్లు మంజూరు చేశామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేశ్ తదితర నేతలు ప్రకటించగా, సీఎంతో పాటు వారి చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణులు క్షీరాభిషేకం చేస్తున్నాయి. అయితే, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సేకరించిన భూములకు బదులుగా అభివృద్ధి పనులు చేపట్టడం మీ గొప్పతనమెలా అవుతుందంటూ ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు భగ్గుమంటున్నారు. దాంతో ప్రస్తుతం సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో రూ.303 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనుల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది.

ఒక్కపైసా కేటాయిస్తే నిరూపించండి

● మంత్రి పొన్నంకు జె. రామకృష్ణ సవాలు



ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం అప్పగించిన కంటోన్మెంట్ భూముల పరిహారం విషయంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని, కంటోన్మెంట్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా మంజూరు చేయలేదని, చేసి ఉంటే నిరూపించాలని కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జె.రామకృష్ణ సవాలు విసిరారు.. ఆదివారం మహేంద్రాహిల్స్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కంటోన్మెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు విడుదల కాలేదని చెప్పారు. ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్ల కోసం కంటోన్మెంట్ బోర్డు 24.6 ఎకరాల భూమిని అప్పగించిందని, దీనికిగాను రాష్ట్ర ప్రభుత్వం 323 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ నిధులను కేంద్ర ప్రభుత్వ కన్సాలిడేటెడ్ ఫండ్‌లో జమ చేయకుండా అంతే విలువైన అభివృద్ధి పనులను కేటాయించాలని బోర్డు తరఫున తాను కేంద్ర ప్రభుత్వాన్ని కోరానని అన్నారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్‌లు ప్రధాని మోదీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ల దృష్టికి తీసుకెళ్లి అంగీకరింపజేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులతో కంటోన్మెంట్‌లో డ్రైనేజీ, నాలాలను అభివృద్ధి చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. పరిహారం నిధులతో పనులు చేపడుతూ, అవి రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా చెప్పుకోవడం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అవగాహన రాహిత్యమన్నారు ఈ నిధులకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు.

రూ. 100 కోట్లు ఇచ్చి మాట్లాడండి: బీఆర్ఎస్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసిన ఘనత కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, మాజీ సభ్యుడు దేవులపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకుడు దేవరాజ్ అన్నారు.. ఆదివారం వారు కంటోన్మెంట్‌లో మీడియాతో మాట్లాడుతూ, అప్పట్లో కంటోన్మెంట్‌లో అభివృద్ధి పనులకు రూ. 90 కోట్లు, ప్యాట్నీ నాలా విస్తరణకు రూ.10 కోట్ల నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణ ప్రతిపాదనలు బీఆర్ఎస్ సర్కారు హయాంలో రూపొందించి, కేంద్ర రక్షణ శాఖకు పంపి, పలుమారు చర్చించామన్నారు. అయితే, తమ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ప్రస్తుతం గ్రేటర్‌లో కంటోన్మెంట్‌లో మాత్రమే కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు ఉన్నారని, అయినప్పటికీ, కంటోన్మెంట్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం కంటోన్మెంట్‌లోని భూములను సేకరించిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు పరిహారంగా 303 కోట్ల రూపాయిలు కంటోన్మెంట్ అభివృద్ధికి వెచ్చించడం.. రాష్ట్ర ప్రభుత్వ గొప్పతనమెలా అవుతుందని వారు ప్రశ్నించారు. కంటోన్మెంట్ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న టీఎన్ శ్రీనివాస్ తదితరులు



వనమహోత్సవానికి హాజరైన మహిళలు

ఆహ్లాదకర వాతావరణంలో వనమహోత్సవం

పద్మారావునగర్, నవంబరు,17 (ఆంధ్రజ్యోతి): హెచ్ఎంటీ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పద్మారావునగర్‌లోని కౌతా కామ కోటి కల్యాణ నిలయంలో 32వ కార్తీక వనమహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సంస్థ సీనియర్ సభ్యుడు ఎస్వీ సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా హాజరు కాగా, పోణంగి బాల భాస్కర్ ప్రార్థనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యక్షుడు సాయిప్రసాద్ సభ్యులకు స్వాగతం పలికారు. సంస్థ కార్యదర్శి కేఎస్ఆర్ మూర్తి కార్యక్రమాలను వివరించారు. శివునికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన వంటి పూజలు నిర్వహించారు. అసోసియేషన్ పురోభివృద్ధికి ఆర్థిక చేయూత నందిస్తున్న ఉచ్చా నిర్మల్ కుమార్, కేఎస్ఎన్ శర్మ, పరకాల మణిబాబు, డీవీఎస్ ప్రసాద్, అరుణ ఉపాధ్యాయ, అనంత పద్మనాభంలను సత్కరించారు.అత్యంత ప్రతిభ కనబర్చిన చిరంజీవులకు సంస్థ తరఫున నగదు పురస్కారాన్ని అందించారు. చివరగా ఉసిరి చెట్టు కింద సభ్యులందరూ వన భోజనంతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నెల్లుట్ల మధుసూదనరావు, కొణితలపూడి రాందాస్,పెనుబర్తి లక్ష్మీప్రసాద్, కవిరాజ్, హెచ్ఎంటీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



గ్రూప్-3 పరీక్ష కేంద్రం వద్ద అభ్యర్థికి ఆల్ ద బెస్ట్ చెబుతున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు

ధైర్యంగా పరీక్ష రాయండి: ఏసీపీ

అడ్డగుట్ట, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రూప్ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేశామని నార్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. ఆదివారం నార్త్‌జోన్ పరిధిలోని 15 గ్రూప్- 3 పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఇలా ఉండగా, పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ పోలీసులు పరీక్ష రాసేందుకు వచ్చిన అభ్యర్థులకు స్వాగతం పలుకుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఎలాంటి ఆందోళనకు గురికాకుండా పరీక్ష రాయాలని అభ్యర్థులకు ఏసీపీ సూచించడంతో పాటు ఆల్ ద బెస్ట్ తెలియజేశారు. సోమవారం కూడా ఇదే తరహాలో అభ్యర్థులకు స్వాగంతం పలుకుతామని ఏసీపీ తెలిపారు.



నియామక పత్రం అందుకుంటున్న జోగు ఈశ్వర్

బీఎస్పీ సికింద్రాబాద్ అధ్యక్షుడిగా జోగు ఈశ్వర్

అడ్డగుట్ట, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) సికింద్రాబాద్ నియోజక వర్గం అధ్యక్షుడిగా అడ్డగుట్టకు చెందిన జోగు ఈశ్వర్ నియమితులయ్యారు. ఆదివారం అడ్డగుట్టలో నిర్వహించిన కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జోగు ఈశ్వర్ మాట్లాడుతూ, సికింద్రాబాద్ నియోజక వర్గంలోని ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తమ పార్టీ కృషి చేస్తుందన్నారు. సికింద్రాబాద్ నియోజక వర్గంలో డివిజన్ స్థాయిలో కొత్త కమిటీల ఏర్పాటుపై కసరత్తు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి బక్కూరి నర్సింగ్‌రావు, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి, మహేందర్, నూతనంగా నియమితులైన సభ్యులు మహేష్, వినోద్ పాల్గొన్నారు.



సమావేశంలో విశాఖ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ - 2024 విజేతలను ప్రకటించిన పులగం రాంచంద్రారెడ్డి, జాలాద్రి విజయ తదితరులు

విశాఖ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ విజేతల వెల్లడి

రాంనగర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న విశాఖ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ - 2024 లో భాగంగా పోటీలో పాల్గొన్న చిత్రాలకు ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విజేతలను ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి పులగం రాంచంద్రారెడ్డి, న్యాయనిర్ణేత జాలాద్రి విజయలు ప్రకటించారు. ఉత్తమ చిత్రం సహస్ర (దర్శకుడు సాయిసృజన్ పెళ్లూరి), ఉత్తమ స్క్రీన్‌ప్లే తనికెళ్ల భరణి (చిత్రం డెడ్ ఎండ్), ఉత్తమ దర్శకుడు కె.శివతేజ (క్యూసెరాసెరా), ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం పొట్టి శ్రీరాములు (నిర్మాత మద్దాళి రఘురామ్), ఉత్తమ నటుడు బీడీఎల్ సత్యనారాయణ (చిత్రం సాగరవాసి), ఉత్తమ సహాయ నటి విజయదుర్గ (కొత్త జీవితం)లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ఎస్వీకే కార్యదర్శి వినయ్‌కుమార్, బీడీఎల్ సత్యనారాయణ, జాలాద్రి విజయ, విజయదుర్గ, పీవీ. చలం, దిలీప్‌కుమార్, కపిల్ జోన్ తదితరులు పాల్గొన్నారు.

సెలూన్ షాపులో యువకుడి ఆత్మహత్య

బంజారాహిల్స్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సెలూన్ షాపులో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఏపీలోని కర్నూల్‌కు చెందిన సురేష్ కృష్ణానగర్‌లోని ఓ షెలూన్ షాపులో ఏడాది పాటు పనిచేసి మానేశాడు. ఈ నెల 16న మరోసారి సెలూన్‌కు వచ్చి యజమానిని కలిసి పనిచేస్తానని అడగడంతో ఒప్పుకున్నాడు. ఆ రాత్రి సురేష్ షాపులోనే పడుకున్నాడు. ఆదివారం ఉదయం యజమాని వచ్చి షట్టర్ కొట్టగా స్పందించలేదు. దీంతో షట్టర్ లేపి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకొని కనిపించాడు. యజమాని ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి



ప్రమాద స్థలంలో పడి ఉన్న గుర్తు తెలియని మహిళ

తిరుమలగిరి నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఈ దుర్ఘటన జరిగింది. ఎస్సై అంథోని అమ్మ తెలిపిన వివరాల ప్రకారం... రసూల్‌పురాకు చెందిన డ్రైవర్ మారుతి తన కారులో రసూల్‌పురా నుంచి బొల్లారం వైపు వెళ్తూ.. లోతుకుంట వద్ద రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని మహిళను ఢీకొట్టాడు. మహిళలకు తీవ్రగాయాలు కావడంతో పోలీసులు 108లో గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. ఇలా ఉండగా, మహిళను ఢీకొట్టడంతో అదుపుతప్పిన కారు ముందుకు దూసుకెళ్లి ఇద్దరు వాహనదారులను ఢీకొట్టడంతో వారు కింద పడిపోయారు. ఇద్దరికీ పోలీసులు ప్రథమ చికిత్స చేయించి పంపించివేశారు. ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు సీజ్ చేసి డ్రైవర్‌ను అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.



నిరసన వ్యక్తం చేస్తున్న ఆటో డ్రైవర్లు

ఓలా, ఉబర్, ర్యాపిడోతో
ఉపాధిని కోల్పోతున్నాం

● ఆటో డ్రైవర్ల ఆవేదన

బంజారాహిల్స్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఓలా, ఉబర్, ర్యాపిడో బైకుల వల్ల తాము ఉపాధి కోల్పోతున్నామని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి, కేటీఆర్ నివాసం రోడ్డులో నిరసన వ్యక్తం చేస్తూ భిక్షాటన చేశారు. బీపీటీఎంఎం సంఘ్ కార్యదర్శి ఈశం శంకర్ మాట్లాడుతూ.. యాప్ ఆధారంగా అక్రమంగా నడిచే బైకులు తమ ఉపాధిని దెబ్బ తీయడానికి కేటీఆర్ కారణమని ఆరోపించారు. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టి మరోసారి తమ ఉపాధిని దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు వెయ్యి రూపాయల వరకు సంపాదించే తామకు ఇప్పుడు రూ.200 కూడా సంపాదించలేని పరిస్థితి నెలకొందన్నారు. భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా ఆటో డ్రైవర్ల సమస్యలపై స్పందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలకు పిలవడం సంతోషమే కానీ రాజకీయ కోణంలో ఆటో డ్రైవర్లను బలిచేయడం సరికాదన్నారు. భిక్షాటనలో ఆటో యూనియన్ నాయకులు ఎండీ హబీబ్, రవి, మహేష్, జానీ, జహంగీర్, కుమార్, బాలాజీ హరిగోపీ పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత..
హోంగార్డును అభినందించిన ఏసీపీ



హోంగార్డు ఓబులేష్‌ను సన్మానిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు

హైదరాబాద్ సిటీ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం సరిగా లేని బాలుడు తప్పిపోగా అతడిని ఓ హోంగార్డు చేరదీసి తల్లిదండ్రులకు అప్పగించాడు. సికింద్రాబాద్ గోపాలపురం పరిధిలో ఈ ఘటన జరిగింది. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు హోంగార్డును అభినందించారు. వివరాల్లోకి వెళ్తే.. ఆదివారం సాయంత్రం సుమారు 5:15 గంటల సమయంలో గోపాలపురం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ హోంగార్డు ఓబులేష్ ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తుండగా.. నాలుగేళ్ల బాబు తప్పిపోయి సరోజినీ దేవి రోడ్‌లోని ఆదర్శ్ కళాశాల వద్ద కనిపించాడు. ఇది గమనించిన కానిస్టేబుల్ ఓబులేష్ ఆ బాలుడిని చేరదీశాడు. బాబు పేరు మహమ్మద్ జునైద్ తండ్రి పేరు మహమ్మద్ ఆరిఫ్ అని, వెస్ట్ మారేడ్‌పల్లిలో ఉంటున్నాడని తెలుసుకున్నాడు. బాలుడిని తీసుకెళ్లి వారి తల్లిదండ్రులకు అప్పగించాడు. కాగా, బాలుడికి మతిస్థిమితం సరిగా లేకపోవడం వల్ల తప్పిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

పబ్బుల్లో వలపు వల

● యువకులకు అందమైన యువతులను ఎరవేస్తున్న నిర్వాహకులు
● అమ్మాయిల మైకంలో మద్యం ఎక్కువ తాగించడమే లక్ష్యం
● భారీగా బిల్లులు వసూలు చేస్తున్న వైనం
● దందాకు చెక్ పెట్టేందుకు సిద్ధమవుతున్న పోలీసులు



హైదరాబాద్ సిటీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల బంజారాహిల్స్‌లోని ఓ పబ్ నిర్వాహకులు డబ్బు కోసం అడ్డదారి తొక్కారు. కస్టమర్స్‌ను ఆకర్షించడానికి వివిధ నగరాల నుంచి అందమైన యువతులను రప్పించి కస్టమర్లకు ఎరగా వేశారు. అశ్లీల నృత్యాలతో వలపువల విసిరారు. వారి మైకంలో పడిన కస్టమర్స్ ద్వారా వివిధ రకాల మద్యాన్ని కొనుగోలు చేయించి రూ.వేలల్లో బిల్లులు వసూల్ చేశారు. ఈ సరికొత్త దందా గురించి తెలుసుకున్న పోలీసులు టాస్క్‌ఫోర్స్ టీమ్స్‌తో కలిసి అర్ధరాత్రి పబ్‌పై దాడిచేశారు. మొత్తం 100 మంది యువకులను, 40 యువతులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల విచారణలో గలీజు దందా నిజమేనని తేలడంతో నిర్వాహకులను అరెస్టు చేసి చేశారు. హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్స్ పరిధిలోని చాలా పబ్‌లలో ఇదే దందా కొనసాగుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

మరోవైపు డ్రగ్స్ దందా..

పబ్స్‌లో మాదకద్రవ్యాలను వినియోగిస్తున్నట్లు అనుమానించిన తెలంగాణ నార్కోటిక్ బ్యూరో (టీజీ న్యాబ్), ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా పలు పబ్స్, క్లబ్స్, బార్ అండ్ రెస్టారెంట్లపై ఇటీవల దాడులు నిర్వహించారు. సైబరాబాద్, హైదరాబాద్ కమిషనరేట్ల పరిధిలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి తదితర ప్రాంతాలలో ఉన్న ప్రముఖ పబ్బులపై ఏకకాలంలో 25 ప్రత్యేక బృందాలతో దాడులు చేశారు. ఈ దాడుల్లో 130 మంది అనుమానితులకు డ్రగ్స్ డిటెక్టివ్ పరీక్షలు నిర్వహించగా.. వారిలో ఆరుగురు వ్యక్తులు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. దాంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఓ మహిళ సైతం ఉంది. వారికి డ్రగ్స్ ఎవరు సరఫరా చేస్తున్నారనే కోణంలో డ్రగ్స్ లింకులపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

పోలీసుల స్పెషల్ ఫోకస్..

పబ్‌లు, క్లబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లపై సిటీ పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. కొంతమంది నిర్వాహకులు అడ్డదారిలో డబ్బు సంపాదించడానికి వివిధ ప్రాంతాల నుంచి అందమైన యువతులను తీసుకొచ్చి కస్టమర్స్‌కు వలపు వల విసురుతున్నారు. అమ్మాయిల మత్తులో పడుతున్న కొంతమంది అక్కడ వినియోగించే సంగీతం హోరును తట్టుకోవడానికి గంజాయి, డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులు స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేసి పబ్‌లపై వరుస దాడులకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా వారంతాల్లో టీన్యాబ్, టాస్క్‌ఫోర్స్, హెచ్ న్యూ, ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక టీమ్‌లుగా ఏర్పడి ఆకస్మిక దాడులు చేయడానికి సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది. డబ్బు కోసం అడ్డదారులు తొక్కుతున్న వారిని ఉపేక్షించేదిలేదని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. హైదరాబాద్ మహానగరాన్ని డ్రగ్స్ ఫ్రీ నగరంగా మార్చడమే లక్ష్యంగా.. మాదక ద్రవ్యాల మహమ్మారి నుంచి యువతను కాపడటమే ధ్యేయంగా వివిధ శాఖల అధికారులు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఇకపై వారాంతాల్లో పబ్‌లు, క్లబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లపై వరుసగా పోలీసులు దాడులు నిర్వహించనున్నట్లు సమాచారం.

జాతీయ స్కూల్ గేమ్స్‌కు తన్మయి



పతకం అందుకుంటున్న తన్మయి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ స్కూల్ గేమ్స్ పోటీలకు హైదరాబాద్‌కు చెందిన 10 మంది చెస్ ప్లేయర్లు ఎంపికయ్యారు. నగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. బాలికల విభాగంలో తన్మయి, శ్లోక, రితిక, రవళిక, ఆస్మా, బాలుర కేటగిరీలో బాసిక్, సాయి, విరించి, అమర్‌నాథ్, మార్టిన్ జాతీయ పోటీల్లో పాల్గొననున్నారు.


అధ్వానంగా పబ్లిక్ టాయిలెట్స్

● నిర్వహణ లోపంతో వినియోగించలేని పరిస్థితి
● ఇబ్బందులు పడుతున్న హమాల్‌బస్తీ వాసులు
● పట్టించుకోని అధికారులు

పద్మారావునగర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని హమాల్‌బస్తీలో పబ్లిక్ టాయిలెట్స్ పరిస్థితి దారుణంగా తయారైంది. వినియోగించుకునే పరిస్థితి లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అగ్గిపెట్టెలాంటి ఇరుకైన ఇళ్లలో దుర్భరమైన జీవనం సాగిస్తున్న తమకు కనీసం వ్యక్తిగత టాయిలెట్స్ నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేదని.. ఒకవేళ నిర్మించుకుందామన్నా స్థలం లేదని చెబుతున్నారు. హమాల్‌బస్తీ ప్రజలు ఇప్పటికీ పబ్లిక్ టాయిలెట్స్ ఉపయోగిస్తుండటం వారి దీనస్థితికి నిదర్శనమని పలువురు పేర్కొంటున్నారు. నివాసాల మధ్య ఉన్న టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉండటంతో పాటు టాయిలెట్స్‌లో నీటి వినియోగం కోసం ఏర్పాటు చేసిన సింటెక్స్ ట్యాంకులు నిరుపయోగంగా మారాయి. ప్రత్యామ్నాయంగా నిర్మించిన సిమెంట్ తొట్టి సైతం చెత్తాచెదారంతో నిండి నిరుపయోగంగా మారింది. నిర్వహణ కరువై టాయిలెట్స్‌లో కాలు పెట్టలేనంత దారుణంగా పరిస్థితి మారింది. అయితే చేసేదేమీ లేక స్థానికులు వాటినే వినియోగించుకుంటున్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్

కొన్నాళ్ల క్రితం బస్తీ పర్యటనలో భాగంగా మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అపరిశుభ్ర వాతావరణం, పబ్లిక్ టాయిలెట్స్ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించినా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య సరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



హమాల్‌బస్తీలోని పబ్లిక్ టాయిలెట్స్

వెంటనే శుభ్రం చేయాలి



అపరిశుభ్రంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్లను వెంటనే శుభ్రం చేయాలి. వాటి నిర్వహణను జీహెచ్ఎంసీ చేపట్టి నీటి సౌకర్యం కల్పించాలి.

- భాగ్యమ్మ, హమాల్‌బస్తీ

కొత్త టాయిలెట్స్‌ను నిర్మించాలి



అపరిశుభ్ర టాయిలెట్స్ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బస్తీలోని పవర్‌బోర్ నుంచి వాటర్ పైపులకు మరమ్మతులు చేసి సింటెక్స్ ట్యాంకులకు నీటి సరఫరా అయ్యేలా చూడాలి. లేదంటే అన్ని సౌకర్యాలతో కొత్త టాయిలెట్స్‌ను నిర్మించాలి.

- అలగారి శివకుమార్, హమాల్‌బస్తీ



విగ్రహాలు చోరీ కావడంతో ఖాళీగా ఉన్న దృశ్యం

పంచలోహ విగ్రహాల అపహరణ

సరూర్‌నగర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప పడిపూజలో ఉపయోగించిన పంచలోహ విగ్రహాలు అపహరణకు గురయ్యాయి. మీర్‌పేట్ పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం ఈ ఘటన జరిగింది.. ఇన్‌స్పెక్టర్ కీసర నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బీఎన్‌రెడ్డినగర్ సమీపంలోని పంచాయతీరాజ్ టీచర్స్ కాలనీలో పునర్నిర్మాణంలో ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో కొందరు అయ్యప్ప స్వాములు పడిపూజ నిర్వహించారు. పూజలో అయ్యప్ప, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి పంచలోహ విగ్రహాలను తెచ్చి పూజలు చేశారు. రాత్రి 11.30 గంటల తర్వాత అందరూ ఇంటికి వెళ్లారు. పూజారి, వంట మనిషి, స్వీపర్ అక్కడే నిద్రపోయారు. కాగా గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి తర్వాత ఆ విగ్రహాలను అపహరించుకుపోయినట్టు గుర్తించి మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు.